

# యువర్స్ అన్‌ఫెయిత్‌ఫుల్లీ

పాలకోడేటి సత్యనారాయణరావు

నువ్వుత్త ఫూల్‌వే కృష్ణా!

లావణ్య ఈ మాట అంటుందని నేను అనుకోనిది గాదు. ఆ మాట కనీసం రెండు నెలల క్రితం, పోనీ మూడు నెలల క్రితం అనాల్సింది. ఆ వేళ ఆ మాట అనేసి ఉంటే ఈ వేళ నన్నింతమంది ఫూల్ అనేవారు కాదు కానీ లావణ్య అలా చేయలేదు.

నా చేతులు పూర్తిగా కాలిపోయాక-
నా జీవితం పూర్తిగ తెల్లవారిపోయాక-

నా ముఖం పూర్తిగ నవ్వులపాలయి పోయాక-

నా హృదయం ముక్కలు ముక్కలయి పోయాక-

ఆ రోజున లావణ్య అంది నువ్వుత్త ఫూల్‌వే కృష్ణా!' అని!

ఈ మాటే అరుణ అంది అపర్ణ అంది. అందరికి కన్నతల్లి కాకపోయినా కంటికి రెప్పలా నన్ను పెంచిన అత్తగారూ అదే అంది ఎటొచ్చీ భాష వేరు. భావం ఒకటే!

"నీ కసలు బుద్ధుందా?' అరుణ.

"మతిపోయిందేమిటి?" అపర్ణ.

"ఇదేమిటమ్మా. ఇలా చేశావ్?" అత్తగారన్న పలుకులివి. ఆ పలుకులతో బాటు ఆవిడ కళ్ళు చెప్పకనే ఎన్నో కథలు చెప్పాయి ఆ పలుకులలో ఆవిడ పడిన బాధ ఉంది, ఆవిడ అనుభవించిన వ్యథ ఉంది ఆ మాతృదేవత మమత. ఆ మూగబాధ వెలికివచ్చి ఆవిడచేత అనిపించిన మాటలివి "నా తల్లివను కున్నాను కృష్ణా! నువ్విలా అన్యాయం చేస్తే ఎలా?"

కానీ ఏం చేయను?

"రెణ్ణెల్ల క్రితమే ఈ సంగతి నాతో చెప్పలేకపోయావుటే?" అంది లావణ్య. ఔను. రెణ్ణెల్లక్రితం ఈ సంగతి చెప్పి వుంటే. కనీసం లావణ్యతో చెప్పివుంటే జీవితం ఇంకోలా ఉండేదేమో!

కానీ ఈ నాడు నేను చేసినది అనుకోను నేను

లోకం నా చర్యను విరసిస్తే విరసించనీ. కానీ నాకు తెలుసు. నేను వెళుతున్న మార్గం నాకు సరి అయినది. ఇంతకీ నేను చేసింది మాత్రం ఏముంది గనుక? నా భర్తకూ, నాకూ పడదని భావించాను ఈ చెర ఎన్నాళ్ళు భరించడం నా తరం కాదనుకున్నాను.

అంతే! కోర్టులో విడాకులకు అప్లయి చేశాను

ఇదేమైనా తప్పా??

—తప్పే అంటున్నారు అందరూ కానీ వాళ్ళకేం తెలుసు!?

♦ ♦ ♦

"కృష్ణణి ఒకయ్య చేతిలో పెట్టేస్తే, నాకేం ఇంక! కృష్ణా రామా! అంటూ గడిపేయొచ్చు కాలాన్ని" నాన్న ఈ మాటలు రోజుకో అయిదారు సార్లన్నా అనేవాడు

అమ్మ అంతే! "నీ కెందుకే ఈ గోలంతా. వెళ్ళి ఏదయినా చదువుకో! రేపో మాపో ఎలాగైనా తప్పదు నీకిది! ఆ తర్వాత నీ యిష్టం' వంటింట్లో ఏదయినా చేయడానికి వెళితే అమ్మ చెప్పే రామాయణం అర్థం ఇది!

ఇంతకీ మూడు సంబంధాలు చివరిదాకా వచ్చి తప్పిపోయాక ఇదుగో ఈ

'అయ్య' దొరికాడు నాకూ. నా ప్రాణానికీ।

'మంచి సంబంధం' అన్నారు పెళ్ళి కుదిర్చిన పెద్దవారు. 'ఘనంగా చేశారు పెళ్ళి' అన్నారు పెళ్ళికొచ్చిన వారు 'ఎంతైనా ఆ వంశమే అంత।' చేసిందంతా నాన్న అయినా. దాని కంతా వంశమే అన్నారు ముసలివాళ్ళు

ఆ అయ్య పేరు మాత్రం ఓ ఇరవై అక్షరాల తర్వాత 'మూర్తి' ఆయన

పెళ్ళయిన రోజునే అన్నీ కాసిద్దాం లోని వారు వచ్చినంత మంది చచ్చాక బతికినంతమంది బతుకుతారు ఆ బతికిన వాళ్ళలో అందరూ తలోదాకీ అవుతారు అయ్యా! అలంకార శాస్త్రజ్ఞుడా! నీ కు జోహార్లు!!

ఇంతకంటే ఎవరయ్యా మంచి ఉపమానం ఉపయోగించగలిగేది?

మా సముద్ర ప్రయాణం మొదట్లో ఎంతో ఆహ్లాదకరంగా సాగింది ఎంత అంటే

* * *

పతనం అనేది మనిషిలో మొదలవకూడదే కానీ మొదలయిందంటే జారుడు మెట్లమీద జారిపోయినట్లే' సిల్లీ పనులు చేసే భర్తను అతి జాగ్రత్తగా వశపరచుకోవటంలోనే వుంది భార్య శక్తంతా'

అనుకొని. అన్నీ కానిచ్చేశారు. సంసార సాగరంలోకి తోసేశారు ఇద్దర్నీ ఒకే తెప్పమీద. సాగరం అని సంసారాన్ని ఎవరు పోల్చారోగానీ ఆయనెవరికో జోహార్లు అర్పించాల్సిందే తప్పదు. సముద్రంలో పడవ ప్రయాణం చేస్తుంటే సముద్రం ప్రశాంతంగా ఉంటే ప్రయాణము సుఖంగా ఉంటుంది అ ల లు ఎక్కువైతే అలజడులు ఎక్కువౌతాయి తుపానే వచ్చిందంటే తెప్ప తునాతునకలవుతుంది. తప్పదు. ఆ తర్వాత తెప్ప

"రేపు నేను సె ల వు పె ట్టా ను' మూర్తి.

"ఏం కథ?" నేను

"కథకేముందీ, మామూలే! కానీ కధానాయకురాలు "

"మామూలు ఇవ్వదుట"

"అలా అయితే కుదరదు సెలవు కాన్సిల్ చేసుకొని "

"ఆఫీసుకు పెళ్ళిపోండి నే వద్దన్నానా?"

"నిజంగానే వెళ్ళిపొమ్మంటున్నావా"

"ఆఁ....''

"అదేం బాగోలేదు. భర్త కోరేది చేయడం భారతనారి కర్తవ్యం!''

"వరుడా, ఏమి నీ కోరిక?''

"ఒక మార్నింగ్‌షో, ఒక మాట్నీ షో ''

"అంతేనా?''

"ఆ తర్వాత దేవి అనుగ్రహం. భుక్తువి ప్రాప్తం '

'సరే అయితే ఒక షరతు ''

'కోరికలు దేవతలు బేషరతుగ అను గ్రహించాలి ''

"పైగా ఇదో షరతా!"

"షరతుకాదు కోరిక ''

"సరే అయితే కొన్ని సవరణలు. మార్నింగ్ షోలోగానీ, మాట్నీలోగానీ దేవిని కారణ రహితముగ స్పృశించుట నిషిద్ధము.''

"కారణ రహితముగ గదా! షరతుకు లోబడుతా!''

"అమ్మా— కారణ రహిత మనేది నేనే నిర్ణయిస్తాను! '

"అంటే టీ ఇస్తేతాగుతావ్‌కానీ ''

"గోల్డుస్పాట్ ఇచ్చినా తాగుతాను ''

''ఇది ఘోరం!"

"ఇంకోటి మార్నింగ్ షో తర్వాత గానీ, మాట్నీ తర్వాతగానీ ఇంకో షో కావాలనడం నిషిద్ధం"

"కావాలనకుండా దేవి అనుగ్రహిస్తే ధన్యుణ్ని!''

"ఆలోచిస్తాం!''

అంతే, ఆ తర్వాత ఆలోచించవచ్చే వారుకాదు సినిమానుంచి సినిమాకు, ఆ తర్వాత ఇంటికి. ఆ తర్వాత యింకో సినిమాకు . అంతా అయేసరికి ఒళ్ళు హూనమయిపోయేది ఇలా ఒక రోజో రెండు రోజులో అయితే ఫర్వాలేదుగానీ

* * *

"ఒంట్లో బాగుండటం లేదా''— మూర్తి.

"నీరసంగా ఉంది ''— నేను

"ఏం సంగతి?''

"లేవగనే కక్కు-న్నాను"

"అంతెవడు తినమన్నాడు?''

"అంతెవడు తిన్నాడు! నే నసలు అన్నం తినలేదు ''

"అయితే పైత్యం చేసిఉంటుంది''

"మీకయితే పైత్యమే చేసింది, కాద నను కానీ నాకు "

"అమ్మ దొంగా? అదా సంగతి?''

"ఏది? ''

"అదే! '' మనసుకు గిలిగింతలు శరీరానికి పులకింతలు

రోజులు ఎంత హాయిగ గడుస్తా యనుకున్నా నేను

* * *




ఒకసారి సినిమాకు వెడితే లావణ్య కనిపించింది. ఆయనకు పరిచయం చేశా. లావణ్య వాళ్ళ చెల్లెల్ని పరిచయంచేసింది. ఆ చెల్లెలు పేరు ఛాయట! ఆ సంఘటనకు ఇంత ప్రాముఖ్యత వస్తుందనుకోలేదు నేను.

ఆ తర్వాత ఏమయిందంటే. ఒక రోజు ఆయన లావణ్య ఇంటికి వెళ్ళారట. ఈ సంగతి ఆయనే చెప్పివుంటే బాగుండేది. కానీ లావణ్య చెప్పేసరికి మనసు చివుక్కుమంది. ఎందుకొచ్చారని అడిగా. ఛాయకు ఉద్యోగం ఇప్పించారట. తన పర్సనల్ అసిస్టెంట్ గా!

ఈసారి మరీ భగుమంది నాకు.

గ్రాడ్యుయేట్ కావాలంటే నేను గ్రాడ్యుయేట్ ను.

పోస్ట్ గ్రాడ్యుయేట్ కావాలనుకుంటే నేను పోస్ట్ గ్రాడ్యుయేట్ ను.

ఇంతకంటే పి. ఏ. కి అర్హతలు అక్కర్లేదనుకుంటాను! పోనీ 'పర్సనల్' అంటే నా కన్న ఆయనకు ఇంకెవరు పర్సనల్?

ఇదంతా బాగుండలేదన్నాను. ఆయనంతా విని నవ్వారు. నవ్వి నెమ్మదిగా అన్నారు. 'కృష్ణా! విషయం బాగలేదు - కానీ ఛాయ బాగుంటుంది మరి!''

ఆయన అదొక్కటే చెప్పినా, ఆయన చెప్పని కథలు నాకు తెలిసాయి.

ఈసారి నా మనసు మండలేదు. హృదయం బద్దలవలేదు. కానీ కంట మ్మట నీళ్లొచ్చాయి. అదీ ఛాయ బాగుం దన్నందుకు కాదు. ఆయన దృష్టికి నేను బాగుండటం లేదన్న నిజానికి!

నిజమే. గర్భిణీ స్త్రీ మొదట్లో అందం గానే ఉంటుంది. ఆ తర్వాత అసహ్యంగ ఉంటుంది. నా దశ ఇప్పుడు రెండోదే నేమో!!

* * *

పతనం అనేది మనిషిలో మొదలవ కూడదే కానీ మొదలయిందంటే జారుడు మెట్లమీద జారిపోయినట్లే. అధోగతికి పోవటం జరుగుతుంది. ఖచ్చితంగ అదే జరిగింది మా ఆయన విషయంలో.

ఛాయకు ఉద్యోగం ఇవ్వటంతో మొద లయిన ఈ 'అఫైర్' ఛాయను మా ఇంటికి తేవటంతో శిఖరాన్ని చేరుకొంది. మా ఇంటికి ఛాయ వచ్చిన రోజున ఛాయను మొదటిసారిగా నా ప్రతిద్వం దిగా చూశాను.

ఛాయ వైజయంతిమాలలాగా లేదు

అలాగని ఛాయ హేమమాలిని లాగా లేదు.

ఆఖరికి తెలుగు సినిమాలో అరక్షణం కనిపించి పేటాడగలిగే ఎక్స్ట్రాలాకూడా లేదు.

ఛాయ ఛాయలా ఉంది. నల్లగ ఉంది. కానీ నలుపులో నాణ్యత ఉందంటారు. కానీ ఛాయలో నాణ్యత లేదు.

ఛాయ సన్నగలేదు. మొదలు, చివర నరికేసిన అరటి స్థంభంలా కిందనుంచి పైదాకా ఒకటే లావుగ వుంది.

ఛాయకు వంపుసొంపులు లేవనను. కానీ అవెక్కడున్నాయో వెతుక్కోవా ల్సిందే- తప్పదు! ఇలాటి ఛాయ నాకు 'అప్రొషిషన్ లీడర్లా' ఉందంటే నా ఒంటికి కారం పూసుకున్నట్లయింది.

ఏమిటీ మగాళ్ళు? వీళ్లు దేన్ని చూసి ప్రలోభపడతారు? అందమా? రంగు రుచి వాసనా ఏమీలేని ఛాయను ఈయన దేన్ని చూసి ప్రేమించారో. పోనీ కామించారో బహుశా ఆ భగవంతు డయినా చెప్పలేకపోవచ్చును.

పోతే కలివిడితనమా? ఏ ఆడదైనా కలివిడిగనే ఉంటుంది. అంతమాత్రాన ఛీ ... ఇంకేముంది ఛాయలో? భగవాన్! ఎందుకు నేనంటే కక్ష?

ఇంత అనుకున్నాగానీ- ఛాయకు కాఫీ ఇచ్చాను. కూర్చుని కబుర్లు చెప్పాను. వెళ్ళేటప్పుడు నుదుట కుంకుమ దిద్దాను. 'మళ్ళీ ఎప్పుడైనా రండి' అన్నాను. అన్నట్లుగనే వచ్చింది నేను ఇంట్లోలేన ప్పుడు!

లావణ్య ఇంటికి వెళ్ళి సాయంత్రం కొంత చీకటిపడ్డాక ఇంటికి వచ్చాను పీక

పంతో, విస్పృహతో అడుగులేసుకుంటూ. సాధారణంగా ఆ సమయానికి ఇంటికి రాని ఆయన ఆ సమయంలో ఇంట్లో ఉండడంచూసి ఆశ్చర్యపోయాను.

'తొందరగనే వచ్చేశారే?''

ఆయన నవ్వారు. "ఛాయ వస్తానంది ఇంటికి. అందుకని''

"ఇంకా రాలేదా అయితే?''

''వచ్చింది. నీ కోసం ఇంతసేపు చూసిచూసి ఇప్పుడే వెళ్ళిపోయింది.''

అబద్ధం. అసలు ఛాయ వచ్చింది నా కోసం కాదు. చూసి చూసి వెళ్ళట మనే ప్రశ్నే లేదు. ఇదంతా కుట్ర! మా ఆయన అల్లిన గూడలో ఛాయ పడిపో యింది. లేకపోతే పై స్పెర్సాగ ... ఏమో!

బెడ్ రూంలోకి వెళ్ళాను భారమైన మనస్సుతో. ఆ పక్కనుచూస్తే అసహ్యా మేసింది. ఇక్కడే.... ఇక్కడే. నో. ఇలా జరగడానికి వీల్లేదు.

అదే అన్నాను ఆయనతో ఆ రోజు రాత్రి. ఆయన దోషి తల వంచుకుని కూర్చున్నారు.

''ఏమీ మాట్లాడరేం?

''ఏం మాట్లాడమంటావ్?''

''అదే. జరిగిందంతా అబద్ధమని చెప్పండి'' నా కంఠంలో బాధ నాకు తెలుస్తూనే ఉంది.

ఆయన ఉలకలేదు. పలకలేదు.

''అయితే జరిగింది నిజమేననయినా చెప్పండి''

''కృష్ణా!'

"నన్నలా పిలవకండి. నా కసహ్యం వేస్తోంది."

''ప్లీజ్!''

"ఏమిటి ప్లీజ్? మీరు 'కృ ష్ణా!'....

## ❋ డాగ్ గేమ్

"మన గురునాధం చేతివ్రేళ్ళు తెగిపోయాయట పాపం! ఎందుకని?

''ప్రక్కింటి వాళ్ళ కుక్కకు ఎన్ని పళ్ళున్నాయో చూద్దామని దాని నోట్లో చెయ్యి పెట్టాడట''

''అయితే?'

''ఆ కుక్క పీక చేతికి వేళ్ళున్నాయో చూద్దామని నోరు మూసుకుంది.''

—ర. కిరెడ్డి నాయు, కాకినాడ-8

అంటే నా శరీరం పులకరించి పోయే రోజులు పోయాయి మీరు దగ్గరకు తీసుకుంటే చాలుననుకునే రోజులుపోయాయి. మీ బిడ్డకు నేను తల్లివి ఔతున్నందుకు గర్వపడిన రోజులు పోయాయి....''

''క్రిష్ణా! ప్లీజ్....''

''నన్ను చెప్పనివ్వండి. ఆపకండి. ఈ వేళ మీరు 'కృష్ణా!' అంటే నావంటి మీద జెర్రులు పాకుతున్నాయి. మీరుదగ్గిరగ రమ్మంటే ప్రాణం తీసుకోవాలనిపిస్తోంది. మీ బిడ్డకు తల్లినౌతున్నందుకు క్షణక్షణం ఏడుస్తున్నాను ఈరోజు .'' ఆవేశపడుతూ అన్నాను నేను.

''ఆవేశపడకు. నా మాట విను....''

''వినను ఎందుకు వినాలి నేను? మీరు నాకేమవుతారని?.... మీ రిప్పుడు నాకేమీ కారు!...''

''కృష్ణా!''

''కృష్ణా కాదు మీ రనాల్సింది. 'ఛాయా!' అని! ఛాయఛాయలా మీ నీడలా ఉండాలనుకొన్నారేమో కానీండి. ఇంటిదగ్గిరమాత్రం కుదరదు ఆ సంగతి మీకు స్పష్టంగా చెబుతున్నాను. ఛాయ నీడ మీమీద పడటం జరిగిపోయింది. మీ మనసంతా ఇపుడో డస్ట్‌బిన్. కానీ ఇది నా ఇల్లు. ఈ ఇంటిమీద ఛాయ నీడ పడకూడదు. ఒకవేళ అలాగే జరిగితే.''

''ఆవేశ పడకు కృష్ణా! నా మాటవిను నా నిస్సహాయత...'


'నాన్సెన్స్! ఏ మెచ్చింది మీ నిస్సహాయతకు! ప్రపంచంలో ఎంతమంది గర్భవతులు కావడంలేదు! ఇదేమంత వైపరిత్యమని? ఇంత కట్టుబాటు లేకపోతే ఎలా? ఛీ—ఇదంతా అనడానికే ఇంత అసహ్యంగ ఉందే! పోనీండి, స్పష్టంగ చెబుతున్నాను గదా! ఛాయను ఇంటికి తీసుకురాకండి. మీ పర్సనల్ అసిస్టెంట్ ఆఫీసులో; ఇంటిలో మీ పర్సనల్ కాపీ కండి. ఇంతకన్నా కోరేదేమీ లేదు, ఇది కోరిక కాదు. నా హక్కు!' అంతా అనేసాక ఆవేశం తగ్గిపోయింది. భోరున ఏడ్చాను. అయినా ఆయన నన్ను దగ్గరగ తీసుకోలేదు, నేను అన్న మాటలు చాల పదునైనవి, మాటలకెంతో బలముండి తీరాలి, లేకపోతే ...

ఇదంతా వెళ్ళి లావణ్యతో చెప్పాను. అరుణతో చెప్పాను. అపర్ణతోనూ చెప్పాను. ఆఖరికి సిగ్గువిడిచి ఆయన కన్నతల్లితోనూ చెప్పాను.

లావణ్య ఏమీ అనలేదు, అరుణ నవ్వేసింది

'ప్రణయ కలహం ఉంటే బలేగ ఉంటుంది లేవే!' అంది అపర్ణ. అత్తగారు అతన్ని మందలించలేదు. పైపెచ్చు నన్నే ఏదో తప్పు చేసిన దానిలా చూశారు.

అన్నీ భరించాను. కానీ....ఛాయ మళ్ళీ మా ఇంటికి రావటం 'భరించలేకపోయాను. ఛాయ ముందు ఆయనను




అగౌరవ పరచటం ఇష్టంలేక. కాట్లకుక్కలకు మల్లే పోట్లాడుకోవటం ఇష్టంలేక ఊరుకొన్నాను.

ఛాయ వెళ్ళిపోయాక ఇంట్లో తుఫానే చెలరేగింది ఆయన్ని దులపవలసినదంతా దులిపేశాను. నేను అన్నవన్నీ ఆయనా దులిపేసుకొన్నారు.

అందుకే ఆ రోజు రాత్రే మా పుట్టింటికి వెళ్ళిపోయాను. పురిటికి అనుకొన్నారందరూ పురిటి నొప్పులకన్నా మనసు పడుకున్న రంపపు కోత ఎంతో ఎక్కువై పోయింది. పురుడొచ్చాక నాన్నగారితో చెప్పాను. 'మీరో సాయం చెయ్యండి నాన్నగారూ!—నాకు విడాకు లిప్పించండి' అన్నాను.

నాన్నగారు ఆశ్చర్యపోయారు. జరిగిందంతా అడిగారు. చెప్పాను. 'సరేలే, విడాకులకే అప్లయి చేద్దాం' అన్నారు. ఆ

సంగతే ఆనందం పట్టలేక, ఆయననుండి నాకు రానున్న 'లిబరేషన్' తల్చుకొని, ఆ సంగతి లావణ్యకు, అపర్ణకు, అరుణకు, అత్తగారికీ రాశాను. ఆఖరికి ఆయనకూ రాశాను—

"మీనుండి నాకు త్వరలోనే విమోచన కలుగుతోంది. ఈ కేసు విచారణలో నాకు తోడ్పడి మీరు మీ ఛాయను చేసుకోవాల్సిందిగ కోరుతున్నాను.

సెలవ్,
కృష్ణవేణి."

* * *

లావణ్య, అపర్ణ, అరుణ అందరూ ఏకగ్రీవంగ తప్పు నాదే నన్నారు.

ఉయ్యాలలో ఊగుతున్న బాబును చూస్తోంటె ఆయన్ను చూసినట్లేఉంటుంది ఈ మధ్య. ఆయనను చూడాలనే కాంక్ష క్షణం క్షణం నన్ను వూపేస్తోంది.

ఆయనా నా ఉత్తరానికి జవాబు రాశారు.

'మైడియర్ కృష్ణా.

నా నుండి నీకు, నీ నుండి నాకు విమోచన ఎన్నటికీ జరగని పని. నీతో ఎంతో సహజీవిద్దామని ఉన్నా కానీ, కోరువాను మన ఇద్దరి మధ్యా ఏ విధమైన గొడవా లేదని అంటారు మన శాంతియుత సహజీవనానికి ఉదాహరణ మన బాబు ఉన్నాడు గదా! కోర్టువారు వీలాగే సహృదయులు వారు విడాకులు ఇవ్వరు

దాసుని తప్పులు దండముతోసరి. నా తప్పులు నీ కృపా వీక్షణములతో సరి. నాపై నీ కసలు ప్రేమ లేదని అనుకోను. పోనీగానీ చివర్న—మన ఇద్దరి కష్టార్జితం బాబు ఎలా ఉన్నాడు? వచ్చే సోమవారం వస్తున్నాను. ఆ వేళ వర్స్ నల్గ ఎకౌంట్స్ సెటిల్ చేసుకొందాం సరేనా??

నా తప్పులు క్షమిస్తున్నావు గదూ—నేను నీ వాణ్ణి. మరి నువ్వో?....

యువర్స్ అండ్ ఫెయిత్ ఫుల్లీ యువర్స్—

మూర్తి—

తా॥క॥ 1. విన్ననే మీ నాన్నగారొచ్చారు, అమ్మాయిని తీసుకురానా అని అడిగారు.

2 ఛాయకు పెళ్ళి సెటిలయింది. శ్రావణంలో పెళ్ళట—

ఉత్తరం అంతా చదివాను.

ఆయనకు నేనంటే ఇష్టం? నాకూ ఆయనంటే ఇష్టమే కాదనను ఇలాటి 'పిల్లి' పనులు చేయకుండా ఉంటానంటే ఇంకా ఇష్టం.

ఉత్తరం మరోసారి చదివాను.

తొందర్లో ఆ చివరి వాక్యం 'యువర్స్. అన్ ఫెయిత్ ఫుల్లీ అని అనిపించింది, మనసారా నవ్వుకొన్నాను. ❋